NATIONAL SENIOR CERTIFICATE EXAMINATION
NOVEMBER 2013

# TELUGU FIRST ADDITIONAL LANGUAGE: PAPER II

Time: 2 hours 70 marks

---

**PLEASE READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY**

1. This question paper consists of  pages. Please check that your question paper is complete.
2. Read the instructions to each question carefully.
3. Answer ALL the questions.
4. All answers must be in Telugu.
5. You may use the last four pages of the Answer Book for rough work. Strike off all rough work before handing in your Answer Book.

---

IEB Copyright © 2013 

# పేపర్ 2

ఈ పేపర్‌లో నాలుగు(4) భాగములు ఉన్నాయి. (నవల, నాటకము, చిన్నకథలు, పద్యములు). మీరు వాటిలో ఏరెండు భాగములయినా తీసికొని వ్రాయండి.

మీరు తీసిన ప్రశ్నలను వేరవేర భాగమునుంచి వ్రాయాలి. మీరు వ్రాసిన జవాబులు ఒకే భాగము నుంచి వద్దు.

IEB Copyright © 2013

1. వ భాగము

నాటకము

1.1 **DRAMA: ESSAY**

ఈ క్రింది నాటకమునకు తగిన అర్థము మీ సొంత మాటలలో వ్రాయండి :

* * *

తండ్రి : గోపీ ! ఈ కార్డు పోస్టుచేసిరా.

గోపి : అంటే ఏం చెయ్యాలి నాన్నగారూ ?

తండ్రి : మీ బడికి వెళ్ళేదారిలో పోస్టాఫీసు ఉంది. తెలుసుకదా ! పోస్టాఫీసు బయట పోస్టు బాక్సు ఉంటుంది. ఈ కార్డు అందులో పడవెయ్యాలి.

గోపి : అందులో వేస్తే ఏమవుతుంది ?

తండ్రి : ఇదుగో ! ఇటుచూడు. కార్డుమీద ఇక్కడ చిరునామా రాశాను. ఇది మామయ్యగారి చిరునామా. మామయ్య పేరు, ఊరు, జిల్లా, పిన్ కోడ్ నెంబరూ అన్నీ దీనిమీద రాసి ఉన్నాయి. పోస్టుడబ్బాలో వేసిన ఈ కార్డును పోస్టాఫీసువాళ్ళు మామయ్య ఊరికి పంపిస్తారు. అక్కడి పోస్టాఫీసువాళ్ళు మామయ్యకు ఈ కార్డు అందిస్తారు.

గోపి : పోస్టాఫీసువాళ్ళు చేసే పని అదా ! నాకింతవరకూ తెలియదు.

తండ్రి : పోస్టాఫీసులు అందుకే ఉన్నాయి. వార్తలు పంపాలంటే వెనకటి రోజుల్లో మనుషులే వెళ్ళి చెప్పేవారు. ఇప్పుడొక కార్డుమీదనో, ఇన్ లాండ్ కవరులోనో లేక కవర్లోనో విషయం రాసి తపాలాపెట్టెలో పడేస్తే చాలు, అది ఎవరికి చేరాలో వాళ్ళకు చేరుతుంది.

గోపి : ఇలాంటి పోస్టాఫీసులు అన్ని ఊళ్ళల్లోనూ ఉన్నాయా ?

తండ్రి : ఇప్పుడు దాదాపు అన్ని ఊళ్ళల్లోనూ ఉన్నాయి. మరీ చిన్న ఊరైతే ఆ పక్కనే ఉండే పెద్ద ఊర్లో ఉంటుంది.

గోపి : మనం రాసిన ఉత్తరాలన్నీ ఆ ఊళ్లకు ఎలా వెళ్తాయి?

తండ్రి : బస్సుల్లో, రైళ్ళలో, విమానాల్లో వెళ్తాయి. ఈ సదుపాయం లేనిచోట్ల కాలినడకన కూడా పంపిస్తారు. మనం రాసిన అడ్రసులను బట్టి ఏ ఊళ్ళకు ఏవి వెళ్ళాలో వేరే వేరే సంచుల్లో పోస్టాఫీసువాళ్ళే పంపిస్తారు.

గోపి : అప్పుడప్పుడూ పోస్ట్‌మేన్ వచ్చి డబ్బులిస్తూ ఉంటాడే ! ఎందుకిస్తాడు ?

తండ్రి : పోస్టాఫీసుద్వారా ఇతర ఊర్లకు డబ్బు పంపించే సదుపాయం ఉంది. దీన్ని మని ఆర్డరు అంటారు. పట్నంలో చదువబోయే మీ అన్నయ్యకు ప్రతి నెలా మనం అలానే డబ్బు పంపించాలి.

గోపి : మని ఆర్డరు అంటే ఏమిటో వివరంగా చెప్పండి నాన్నగారూ !

తండ్రి : పోస్టాఫీసులో మనిఆర్డర్ కొరకు ఒకఫారం దొరుకుతుంది.దాన్నిపూర్తి చేసిడబ్బుకట్టేస్తే అన్నయ్యకుమరోపోస్ట్‌మేన్ అక్కడ అందిస్తాడు.

గోపి : పోస్టాఫీసువల్ల ఇంకే ఉపయోగాలున్నాయి ?

తండ్రి : వాటిల్లో మనం డబ్బు దాచుకోవచ్చు. మీ బడి పిల్లలకోసం ప్రత్యేకంగా పొదుపు పథకం 'సంచయిక' ఉంది. మీరు దాచుకొన్న డబ్బుపై వడ్డీ కూడా ఇస్తారు. మీ మేస్టారినడిగి నీవుకూడా సంచయికలో చేరు. నేను నీకపుడపుడూ ఇచ్చే చిల్లర డబ్బులు దుబారాచేయకుండా సంచయికలో దాచుకొంటే నీకు తర్వాత్తర్వాత పనికొస్తాయి. కొన్ని పెద్దగ్రామాల్లోని పోస్టాఫీసుల్లో టెలిగ్రాం సౌకర్యం కూడా ఉంటుంది.

గోపి : టెలిగ్రాం అంటే ఏమిటి నాన్నగారూ !

తండ్రి : టెలిగ్రాం అంటే వేగిరంగా తంతి తీగలద్వారా వెళ్ళేవార్త. ఒక చోటినుండి మరోచోటికి తక్కువ సమయంలో వార్త చేరుతుంది.

గోపి : ఇన్ని పనులు చేయడానికి పెద్ద పట్టణాల్లో ఒక్క పోస్టాఫీసు సరిపోతుందా ?

తండ్రి : పెద్దపట్టణాల్లో చిన్న తపాలా కార్యాలయాలు (బ్రాంచి పోస్టాఫీసులు) చాలాఉంటాయి.అందువల్లసౌకర్యంగాఉంటుంది.తంతికార్యాలయాలు కూడా వేరుగా ఉంటాయి. వీటికి ముఖ్య కార్యాలయాలు కూడా ఉంటాయి. ఇవన్నీ ప్రజలకు వార్తా సౌకర్యాలు కల్గిస్తున్నాయి.

గోపి : సరే ! తెల్సింది నాన్నగారూ ! దార్లో ఉత్తరం పోస్టుచేసి బడికి వెళ్తాను. నా మిత్రులకుకూడా ఈ విషయాలన్నీ చెప్తాను. ఈరోజే మా మాష్టార్ని అడిగి 'సంచయిక' లో డబ్బు దాస్తాను. **[35]**

IEB Copyright © 2013

## 1.2 DRAMA: CONTEXTUAL

క్రింది ఇచ్చిన "రెండు పిల్లులు , ఒక కోతి " నాటకంలో భాగా చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

# రెండు పిల్లులు, ఒక కోతి

అనగనగా రెండు పిల్లులు. ఒకటి నల్లపిల్లి ! ఒకటి తెల్లపిల్లి! రెండు పిల్లులూ కలిసి ఎక్కడినుంచో ఒక రొట్టెను తెచ్చుకొని, ఒక చెట్టు కిందికి చేరినాయి.

నల్లపిల్లి : ''ఏయ్ తెల్లపిల్లీ ! ఈ రొట్టెలో
పెద్ద వాటా నాది ! చిన్న వాటా నీది!''

తెల్లపిల్లి : ''దొంగవేషం వేయకు !
మన కిద్దరికీ చెరోసగం పంచుతావా ? లేదా ?''

నల్లపిల్లి : ''అట్లా దెబ్బలాడితే, నీకు రవ్వంతైనా
పెట్టను ! పోపో ! ఏమి చేస్తావు నన్ను?''

తెల్లపిల్లి : ''రొట్టెను ఇద్దరం కలిసి తెచ్చుకొన్నాము.
కనుక సమానంగా తినడం న్యాయం!''

నల్లపిల్లి : ''ఈ రొట్టె, సమానంగా విరగదు. నేనెక్కువ
కష్టపడినాను కనుక నా కెక్కువ వాటా కావలె!''

ఈ విధంగా కస్సుబుస్సులాడుకునే పిల్లుల్ని ఆ చెట్టుమీద కూర్చున్న కోతి ఒకటి చూసింది. ఆ రొట్టెను కాజేయవలెననుకొని, కిందికి దూకింది !

కోతి : ''పిల్లులారా ! పిల్లులారా !
ఎందుకు మీకీ దెబ్బలాట ?
రొట్టెలో వాటాలు తెగలేదా ?
అందుకేనా ఈ కీచులాట !
నేను మీకు పంచుతాను రండి !
రొట్టె నిట్లా నా కివ్వండి !''

పిల్లులు కోతి మాటలు నమ్మినాయి. కోతి దగ్గరకు చేరినాయి. రొట్టెను కోతి కందించినాయి.

కోతి : ''చూడండి ! రొట్టెను ముక్కలు చేస్తాను
చెరో సగం మీ కందిస్తాను''

అంటూ రొట్టెను రెండు ముక్కలుగా విరిచింది. కానీ ఒకటి పెద్దది. రెండోది చిన్నది. పిల్లులు తెల్లబోయినాయి.

కోతి : ''అయ్యో ! హెచ్చూ తగ్గూ వచ్చింది!
అయినా, కంగారేముంది !
చూడండి ! రెండూ సరిచేస్తాను !
చెరిసగమూ ఇస్తాను !''

అంటూ పెద్దముక్కను కోతి తన నోట్లో పెట్టి కొద్దిగా కొరికింది. రెండు ముక్కల్నీ పిల్లులకు చూపించింది !

పిల్లులు : ''మళ్లీ హెచ్చూ తగ్గూ వచ్చింది
మా కిది ఎంతో ఇబ్బంది''

అన్నాయి. కోతి రెండు ముక్కల్నీ సమానంగా చేసే వంకతో మొత్తం రొట్టె నంతటినీ మింగివేసి గబుక్కున చెట్టు మీదికి ఎగిరి గంతులువేస్తూ పండ్లికిలించి, వేళాకోళం చేస్తూ వెళ్లిపోయింది !

పిల్లులు బిక్కమొగం వేసుకొని కోతిని చూస్తూ నిలబడిపోయినాయి. ''మన తగవు మనమే తీర్చుకొంటే బాగుండేది ! ఈ కోతిని నమ్మి మోసపోయినాము. మనకేమి మిగిలింది?'' అన్నది తెల్లపిల్లి!

నల్లపిల్లి : ''మనకేమి మిగిలింది?
ఆకలి మిగిలింది ! కోపం మిగిలింది !
ఏడుపు మిగిలింది !

అంటూ ఏడ్చింది ! ''మనమింకెప్పుడూ తగవులాడుకోవద్దు !'' అన్నది తెల్లపిల్లి. రెండు పిల్లులూ చెంపలు వేసుకొన్నాయి.

IEB Copyright © 2013

1.2.1 ప్రశ్నలు

(a) రొట్టెలో పెద్ద వాటా అడిగిందెవరు ? (2)

(b) పిల్లులను చూసినది ఎవరు ? (2)

(c) కోతి పిల్లులను ఏమని పలకరించింది ? (2)

(d) పిల్లులకు మిగిలింది ఏమిటి ? (2)

(e) చివరికి తెల్లపిల్లి ఏమన్నది ? (2)

1.2.2 పదకేళి

Identify the Telugu words from the clues given in English.

English word:

(a) Festival of Lights (b) ambition

(c) Animals (d) Telugu Language

(e) happiness (f) incident

(g) heavy

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| నా | వా | ర | మః | సో | మ | గు | ట | తె |
| దీ | డి | యు | స | ం | ఘ | ట | న | లు |
| పా | క | స | ం | తో | ష | ము | హా | గు |
| వ | న | రు | తో | డ | ప | ట | జ | భా |
| ళి | జే | వి | లో | ల | క్ష్య | ం | ద | ష |
| కె | ల | జ | ం | తు | వు | లు | బ | గ |

(7)

1.2.3 ఈ క్రింది ఇచ్చిన క్రియలను మిగిలిన రెండు కాలములలో వ్రాయండి.

(a) బడికి వెళ్ళాను (2)

(b) అన్నం తింటున్నాను. (2)

(c) సినిమా చూస్తాను (2)

(d) కాఫి త్రాగుతున్నాను (2)

(e) పుస్తకము చదివాను (2)

1.2.4 ఈ క్రింది వాక్యములను ఆంగ్లంలో వ్రాయండి.

(a) శుభ్రమైన దుస్తులు ధరించుము. (2)

(b) చక్కగా ఆటలు ఆడుకో. (2)

(c) దైవధ్యానం మరువవద్దు. (2)

(d) మితిమీరి తినవద్దు. (2)

**[35]**

IEB Copyright © 2013

2. భాగము

2.1 **SHORT STORY: CONTEXTUAL**

క్రింది ఇచ్చిన "కోతి ఉపవాసం" కథ చదివి దానిని ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి

## కోతి ఉపవాసం

ఒక కోతి ఒకరోజు స్వామీజీ ఉపన్యాసం విన్నది. దానికి ఉపన్యాసం చాలా నచ్చింది. ఒక పర్వదినాన రోజంతా ఉపవాసం చేయాలనుకుంది. జపం చేయడానికి నిశ్చయించుకుంది. పని అంతా పూర్తి చేసుకుంది. కూర్చొని జపం మొదలుపెట్టింది.

ఉన్నట్టుండి దానికొక సందేహం వచ్చింది. "ఈ రోజంతా ఉపవాసం చేసి జపం చేస్తుంటే, రేపు నాకు చాల నీరసంగా ఉంటుందేమో! అప్పుడు మరి చెట్టునుంచి చెట్టుకు దూకి పళ్ళు కోసుకోగలనా? నీరసం మరీ ఎక్కువైపోతే! ఎలా? ఏమీ చెయ్యలేనేమో ?"

ఈ ఆలోచన వచ్చాక, కోతి జపం చేయటం ఆపింది. అప్పటికప్పుడు లేచి చెట్టూపుట్టా గాలించి మరునాటికి సరిపడే ఆహారం సేకరించింది. దానిని ఒక మూల భద్రపరిచింది. మళ్ళీ జపం కొనసాగించింది.

మరి కొంత సేపటికి కోతికి ఇంకో ఆలోచన వచ్చింది. "రేపు నీరసం వల్ల నేను నడవలేకపోతేనో? ఆహారం నాముందే ఉంచుకొని కూడ ఆకలితో అలమటించి పోతాను కాబోలు!" ఈ ఆలోచనతో పాపం కోతి ఎంతో బాధపడిపోయింది. వెంటనే లేచింది. ఆహారాన్ని తన చేతికి అందుబాటులో ఉంచుకుంది. మళ్ళీ జపం ఆరంభించింది.

ఆ కోతికి కొంతసేపటికి మరో ఆలోచన వచ్చింది. "ఒకవేళ నేను మరీ నీరసించిపోయి ఆహారాన్ని అందుకొని నోటిలో కూడా పెట్టుకోలేకపోతేనో," అంటూ జరగబోయేది ఊహించుకుంది. ఆహారాన్ని నోటిలోనే ఉంచుకొని ఉపవాసంతో జపం చేయాలనుకుంది. ఆ విధంగానే అది ఆహారాన్ని నోటిలో పెట్టుకుని జపం చేయబోయింది. కాని నోటిలో నిండుగా ఆహారం పెట్టుకొని జపం ఎట్లా చేస్తుంది ?

చివరకు కోతి బాగా ఆలోచించి ఒక నిర్ణయం తీసుకుంది. "భోజనం నోట్లో ఉంచుకోవడం ఎందుకు ? ఇప్పుడైతే ఏమిటి ? రేపైతే ఏమిటి ? ఎలాగూ అది నేను తినవలసిందేకదా! అందువల్ల ఈ ఆహారం ఇప్పుడే తినేసి కూర్చుని, సుఖంగా జపం చేసుకుంటాను" అనుకుంది. తనకు వచ్చిన ఈ గొప్ప ఆలోచనకు ఎంతగానో మురిసిపోయింది. ఆహారం తీసుకుంది. నిద్ర ముంచుకొచ్చింది. స్వామీజీ ఉపన్యాసం మరచిపోయింది. పక్క పరచుకుంది. హాయిగా నిద్రపోయింది.



## ప్రశ్నలు

2.1.1 **కింది వాక్యాలలో గీత గీసిన పదాల అర్థం తెలుసుకొని రాయండి :**

(a) శివరాత్రి <u>పర్వదినం</u>. ఆ రాత్రి జాగరణ చేస్తారు.
పర్వదినం = (2)

(b) ఏకాదశి రోజున <u>ఉపవాసం</u> చేస్తారు.
ఉపవాసం = (2)

(c) గాజుగ్లాసులు పగలకుండా <u>భద్రంగా</u> పెట్టాలి.
భద్రంగా = (2)

IEB Copyright © 2013

2.1.2 **కింద ఇచ్చిన పదాలతో ఖాళీలను సరిగా పూరించండి :**
**(ఊహించాడు, నీరసం, నచ్చింది, గాలించి)**

(a) అన్నం తినక పోవడం వల్ల నాకు ______________ వచ్చింది. (1)

(b) ఆకలితో ఉన్న నల్లపిల్లి ఎలుకను ______________ పట్టుకుంది. (1)

(c) మామయ్య ఇచ్చిన పెన్ను నాకు ఎంతగానో ______________ (1)

(d) రైతు నల్లటి మబ్బులను చూచి వానవస్తుందని ______________ (1)

2.1.3 ఈ కింది వాటికి ఒక అక్షరం లేదా రెండు అక్షరాలు ముందు చేరిస్తే, కొత్తపదం తయారౌతుంది. ఆ పదాలు ఏమిటి ? పాఠంలో అవి ఎక్కడ ఉన్నాయో కనుక్కోండి:

______రసం; ______హారం; ______జనం; ______దేహం; ______వాసం; (5)

2.1.4 ఆలోచన, కొంతసేపు, బాధపడి, నిర్ణయం, నోట్లో, సుఖంగా, స్వామీజీ, నిద్ర, చెట్టు, పుట్ట, నిశ్చయించు, పూర్తి, ఉన్నట్టుండి, పళ్లు, ఆరగించు
పై పదాల్లో నీకు నచ్చిన వాటిని కింది గళ్లలో రాయండి.

| | | |
|---|---|---|
| | | |
| | | |
| | | |

(9)

ఉపాధ్యాయుడు ఏ పదాన్ని చెప్తాడో, ఆ పదాన్ని సున్నాతో చుట్టండి.
గళ్ళలోని అన్ని పదాలు పూర్తికాగానే చేతులెత్తండి.

2.1.5 **కింది ప్రశ్నలకు జవాబులు రాయండి :**

(a) స్వామీజీ ఉపన్యాసంలో ఏమిచెప్పాడు ? (2)

(b) కోతి ఏ ఏ ఆహార పదార్థాలను సేకరించింది ? (2)

(c) కోతి ఎందుకు ఉపవాసం చేయాలనుకుంది ? (2)

(d) కోతి ఎన్ని సార్లు ఆలోచించింది ? (2)

2.1.6 గీత గీసిన పదాల స్థానంలో బహువచనం ఉంచి వాక్యాన్ని సరిచేయండి :

(a) తోటలో జామచెట్టు ఉన్నది. (1)

(b) జామ చెట్టుపై కోతి ఉన్నది. (1)

(c) కోతి జామ పండు తింటున్నది. (1)

**[35]**

IEB Copyright © 2013

## 2.2 SHORT STORY: ESSAY

ఈ క్రింది "కృతఘ్నత" కథను చదివి, అర్థం చేసి కొని మీ సొంత వాక్యములతో కథను క్లుప్తంగా వ్రాయండి.

# కృతఘ్నత

ఒకప్పుడు ఒక బాటసారి అరణ్యమార్గమున నడచి పోవుచుండెను. దారి ఇరుప్రక్కలను దట్టమగు పొదలతో నిండియుండెను. అతడు కొంతదూరము పోవుసరికి ఒక పొద తగులబడుచుండెను. ఆ మంటలమధ్యమున ఒక నాగుబాము ఎటుపోవుటకును వీలులేనిదై మరణభీతిచే విచారించుచుండెను. దయగల ఆ మార్గస్థుడు ఆ దృశ్యమును చూచుచు అచట నిలబడెను.

తన దిక్కునకు చూచుచున్న పాంథుని చూచి త్రాచు పాము ఇట్లనెను: "ఓ మహానుభావా! ఆపదలో తగుల్కొనిన నాకు నీవు భగవంతునివలె ప్రత్యక్షమయితివి. లోకములో పరోపకార మొనర్చుటకంటె వేఱొక ఉత్తమ ధర్మము లేదుకదా! ఏదైన ఉపాయముచేసి నన్ను ఈ అగ్ని జ్వాలలనుండి రక్షింపుము. ఒక ప్రాణదానముచేయుట వేయి యజ్ఞము లొనర్చుటతో సరియగును. కావున ఆలసింపక నన్ను ఈ అపాయమునుండి రక్షింపుము."

కరుణాళువగు ఆ బాటసారి సర్పము చెప్పిన మాటలను విని జాలిపడెను. వెంటనే తనకడనున్న చేతికఱ్ఱకొనకు సంచిని కట్టి, నేర్పుతో మంటలమధ్యమునకు వదలెను. ప్రాణ భయముచే అసురుసురై యున్న ఆ భుజంగము తోడనే సంచిలో



దూఱెను. అపుడు పాంథుడు ఆ సంచిని మెల్లగ బయటకు తీసి నేలపై వదలెను. పాము సంచినుండి బయటకువచ్చుటయే తడవుగ ఆ బాటసారిని కఱవబోయెను. ఉపకారము చేసిన ఆ తెరువరి పాము తనపైకి విషము గ్రక్కుచు వచ్చుటనుజూచి భయపడి మనసులో ఇట్లు అనుకొనెను: ''ఇది మిగుల క్రూరమైనది. క్రూరజంతువులకు ఎన్నడును సాయము చేయరాదు. నేను బుద్ధిహీనుడను. దీనిని మంటలనుండి ఈవలకు దీసితిని. దీని బారినుండి తప్పించుకొనుటకు, ఇచ్చవచ్చినట్లు పరుగెత్తుటకు కూడ వీలు లేదు. మార్గమునకు ఇరు పార్శ్వములును

IEB Copyright © 2013

పొదలతోడను, వృక్షములతోడను నిండి ఉన్నవి. ఈ పాము నా వెంట బడినది. ఈ ఇఱుకు త్రోవలో దీని బారినుండి తప్పించుకొనలేను. అయ్యో! నా అంతట నేను ఈ అపాయము తెచ్చిపెట్టుకొంటిని. ఈ అరణ్యమున నన్ను కాపాడువారు ఎవరును లేరు.''

ఇట్లు అనుకొనుచు అతడు శక్తికొలది కాళ్లు తడబడుచుండగ పరుగెత్తసాగెను. త్రాచుపాము పడగ విప్పి భయంకరముగ అతనిని వెంబడించెను. కొంతదూరము పోవుసరికి ఒక నక్క అతనికి ఎదురువచ్చెను. ఆ నక్క బాటసారిని, తరుముకొనివచ్చుచున్న పామునుకూడ చూచి సంగతి గ్రహించెను. వెంటనే పాంథునితోడను, పాముతోడను నక్క ఇట్లు పలికెను:''ఓయీ, 'పాఱుబోతా! ఏల అట్లు పరుగెత్తుచున్నావు? ఇచట ఆగుము. ఓ భుజంగమా! అనవసరముగ నీవు ఏల ఈ మూర్ఖుని వెంట పోవుచున్నావు? మీ మీ సంగతి నాకు చెప్పుడు.''నక్క మాటలు విని పాము ఆగెను. పాంథుడును పరుగెత్తక నిలిచెను. అప్పుడు బాటసారి నక్కతో ఇట్లు చెప్పెను:''నేను ఈ అరణ్యమున ఈ ఇఱుకు త్రోవ వెంట నడచుచుంటిని. కొంతదూరము పోవుసరికి ఈ పాము మంటల మధ్యమున చిక్కి ప్రాణాపాయస్థితిలో ఉండెను. నేను దయతలచి పాము మాటలు నమ్మి, క్రూర జంతువు అనియైనను తలపక దీనిని రక్షింపవలెనని అనుకొంటిని. నాకడ ఉన్న చేతికఱ్ఱకు ఈ గుడ్డసంచిని కట్టి ఉపాయముతో మంటల మధ్యభాగమునకు విడిచితిని. పాము ఈ సంచిలో దూరియుండగా నేను సంచిని బయటకు

లాగితిని. సంచినుండి బయటకు వచ్చుటయే తడవుగ ఈ పాము నన్ను కఱచుటకు వెంటాడుచున్నది.''

నక్క ఆ మాటలు విని ''ఇంత పెద్ద పాము ఈ చిన్న సంచిలో ఎట్లు దూరినది? నేను నమ్మజాలను'' అనెను. అపుడు పాము ''ఈతడు చెప్పినది నిజమే. నేను ఇప్పుడుకూడ ఈ సంచిలో ప్రవేశింపగలను'' అనెను. నక్క బాటసారికి ''సంచిని ఆవల పడవేయుము'' అని సంజ్ఞ చేసెను. సంచిని పడవేయుటయే తడవుగ పాము దానిలోనికి దూరెను. తెలివిగల ఆ నక్క మార్గస్థునికి సంచిలో దూరిన పామును చేతి బడియతో మోదుము అని సైగ చేసెను. వెంటనే అతడు దానిని తన చేతి కఱ్ఱతో చావ మోదెను. అప్పుడు నక్క పథికునితో ''ఎన్నడును నీవు క్రూరజంతువులపై దయజూపకుము. పొమ్ము'' అనెను. బాటసారి ప్రాణము దక్కినందులకు సంతసించుచు పోయెను.

**[35]**

3. ప భాగము

# నవల

## 3.1 NOVEL: CONTEXTUAL

ఈ క్రింది ఇచ్చిన పేరా "సయాల్ సాహసం" లోనిది. అది చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

### సయాల్ సాహసం



బాల్యంలోనే సాహసం చూపి ఎంతో మంచి పిల్లలు జాతీయ బహుమతి అందుకున్నారు. వారిలో 'సయాల్ లహ్నాబాయ్' ఒకరు. ఆమె గుజరాత్ రాష్ట్రంలో 'బరాఅతడ్' గ్రామంలో జన్మించింది. వీరిది ఆదిమవాసి కుటుంబం ఈమె తండ్రి కార్మికుడు. ఈమెకు ఇద్దరు సోదరులు, ఒకసోదరి. సయాల్‌కు చదువు, ఆటలు, సంగీతమంటే చాల ఇష్టం. అదే గ్రామంలో నిర్మల అనే అమ్మాయి ఉండేది. ఆమె సయాల్‌కు మంచి స్నేహితురాలు. నిర్మలకు కూడా ఆటలంటే ఇష్టం. వీలు చిక్కినప్పుడల్లా వారు అడవికి వెళ్ళి ఆడుకునేవారు.

ఆ రోజు సెలవు దినం. సయాల్, నిర్మల ఆడుకోడానికి అడవికి వెళ్ళారు. అక్కడ దాగుడుమూతలు ఆడారు. అప్పుడు "హిస్... హిస్..." అనే శబ్దం వినబడింది. ఒక కొండచిలువ ఒక్కసారిగా నిర్మల కాళ్ళను చుట్టివేసింది. ఆమె బిగ్గరగా కేకలు వేసింది

నిర్మల కేకలు విన్న సయాల్ పరుగుపరుగున వచ్చిచూసింది. దగ్గర ఉన్న కర్రతో కొండచిలువను బాదింది. కాని అది నిర్మలను వదలలేదు. సయాల్ "కొండచిలువ విషజంతువు కాదని. భయపడవద్దని" నిర్మలకు ధైర్యం చెప్పింది. తన చేతిని కొండచిలువ

నోటి దవడలకు అడ్డంగా పెట్టింది. బాగా నొక్కింది. దానికి ఊపిరి సలపకుండా చేసింది. ఉక్కిరిబిక్కిరి అయిన కొండచిలువ నిర్మలను వదలివేసింది. నిర్మల తప్పించుకొని పరుగెత్తింది. సయాల్ కూడా నేర్పుగా ఒక్క ఉదుటున తన చేతిని వెనక్కి లాగేసుకొని పరుగెత్తింది. సయాల్ సాహసంతో తనను కాపాడినందుకు నిర్మల కృతజ్ఞతలు తెలిపింది.

బాలలూ చూశారా! సయాల్ ఎంత సాహసాన్ని చూపిందో! ఆమె సాహసానికి మెచ్చి అప్పటి మన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఆమెకు జాతీయ బహుమతి అందజేసింది.

## ప్రశ్నలు

3.1.1 **ఈ కింది పదాలకు అర్థాలు ఈ పుస్తకం చివర ఎక్కడ ఉన్నాయో గుర్తించి, రాయండి :**

కార్మికుడు, బాదటం, నేర్పు, కృతజ్ఞతలు (4 × 1 = 4)

3.1.2 **కింది వాక్యాలను వరుసలో పెట్టండి :**

(a) సయాల్ కొండచిలువను ఊపిరి సలపకుండా చేసింది. (1)

(b) సయాల్ స్నేహితురాలు నిర్మల (1)

(c) కొండచిలువ నిర్మల కాళ్ళను చుట్టివేసింది. (1)

(d) సయాల్, నిర్మల ఆడుకోవడానికి అడవికి వెళ్ళారు. (1)

(e) సయాల్ కొండచిలువను కర్రతో కొట్టింది. (1)

(f) కొండచిలువ ఉక్కిరిబిక్కిరై నిర్మలను వదిలివేసింది. (1)

(g) సయాల్ తన చేతిని వెనక్కు తీసుకొని పరుగెత్తింది. (1)

IEB Copyright © 2013

3.1.3 **సరియైన మాటను బ్రాకెట్టులో రాయండి :**

(a) భయం బయం భమం [ ] (1)

(b) నిర్మల నిర్మ్యల నిర్మల [ ] (1)

(c) శబ్దం శబ్దం పబ్దం [ ] (1)

(d) ధైర్యం దైర్యం దైరం [ ] (1)

(e) క్రుతజ్ఞత కృతజ్యత కృతజ్ఞత [ ] (1)

3.1.4 ఉ. ఇలాంటి పదాలను మరికొన్ని రాయండి:

(a) పరుగు______________ పరుగుపరుగున (1)

(b) వెంట ______________________________ (1)

(c) తొందర ______________________________ (1)

(d) దగ్గర ______________________________ (1)

3.1.5 **కింది వాక్యాలను చదివి పాఠం ఆధారంగా సరిగా రాయండి :**

(a) నిర్మలకు వంట చేయటం ఇష్టం. (3)

(b) సయాల్, నిర్మల ఆడుకోవడానికి పట్నం వెళ్ళారు. (3)

(c) సయాల్‌కు ముగ్గురు సోదరులు. (3)

(d) నిర్మల కొండ చిలువను కర్రతో కొట్టింది. (3)

(e) సయాల్ రాష్ట్ర బహుమతి అందుకొన్నది. (3)

**[35]**

## 3.2 NOVEL: ESSAY

మీరు చదివిన ఒక మంచి ప్రముఖ నవలను (తెలుగు నవల) మీ సొంత వాక్యములలో $1\frac{1}{2}$ పేజీలకు మించకుండా వ్రాయండి.

**[35]**

IEB Copyright © 2013 

4. వ భాగము

పద్యములు

## 4.1 POEMS: CONTEXTUAL

ఈ క్రింది పద్యమును చదివి దాని ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

### మంచి పిల్లవాడు

(అభినయగీతము)

| | | |
|---|---|---|
| పెందలకడ | తొలగెదను | జాతి |
| ముదము | మెలగెదను | బంటు |
| విందులు | భక్తి | |
| తుంటరి | రక్తి | |

**1**

పెందలకడనే
లేచెదను
పొందుగ మొగమును
కడిగెదను





**2**

చక్కగ స్నానము
చేసెదను
మిక్కిలి దేవుని
వేడెదను

**3**

ఉతికిన బట్టలు
కట్టెదను
ముదమున పాఠము
చదివెదను



IEB Copyright © 2013



**4**

అమ్మకు తోడై
నిల్చెదను
కమ్మని విందులు
మ్రింగెదను

**5**

వేళకు బడికి
పోయెదను
మేలగు చదువులు
నేర్చెదను





**6**

భక్తిని గురువుల
కొల్చెదను
రక్తిని ఆటలు
ఆడెదను

**7**

తుంటరివాండ్రకు
తొలగెదను
బంటై జాతికి
మెలగెదను.



ప్రశ్నలు

4.1.1 ఈ క్రింది పదలకు దానిని అర్థాలు వ్రాయండి.

(a) తుంటరి (2)

(b) తోలగెదను (2)

(c) బంటు (2)

(d) విందులు (2)

4.1.2 ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

(a) పెందలకడనే లేచి ఏమి చేసేదవు ? (2)

(b) స్నానము చేసిన తరువాత ఏమి చేస్తావు? (2)

(c) అమ్మకు తోడుగా ఉండి ఏమి మ్రింగెదవు ? (2)

(d) బడికి పోయి ఏమి నేర్చుకుంటావు? (2)

(e) భక్తిని ఎవరిని కొల్చెదవు? (2)

4.1.3 ఈ క్రింది ఖాళీలను పూరించండి

(a) పొందుగ _______________ కడిగెదను. (1)

(b) చక్కగ _______________ చేసెదను. (1)

(c) ఉతికిన బట్టలు _______________ (1)

(d) _______________ బడికి పోయెదను. (1)

(e) మేలగు చదువులు _______________. (1)

(f) కమ్మని _______________ మ్రింగెదను. (1)

(g) భక్తిని గురువుల _______________ (1)

IEB Copyright © 2013

4.1.4 ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి :

(a) నీవు ఎప్పుడు నీ ముగము కడిగెదవు? (2)

(b) నీ స్నానం ఎక్కడ చేసెదవు? (2)

(c) నీవు నీ పాఠము ఎప్పుడు చదివెదవు? (2)

(d) నీ బడి ఇంటి దగ్గరనా? (2)

(e) నీవు తుంటరివాడు. అవును/ కాదు. (2)

**[35]**

## 4.2 POEMS: CONTEXTUAL

పద్యము

ఈ క్రింది పద్యమును చదివి ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

కాకి మర్రి పండు తెచ్చి
తాటి చెట్టు మీద కొచ్చి
కాళ్ళ మధ్య నొక్కిపట్టి
ఆరగింపు మొదలు పెట్టె.

అంత ఒక్క మర్రి గింజ
ఆ మట్టల మధ్య రాలె
అంత చిన్న విత్తు చూచి
ఆహాహాయని నవ్వె తాడి.

గాలిలోని ధూళికన్న
కంటిలోప నలుసుకన్న
కర్రి ఆవగింజకన్న
మర్రి గింజ చాల చిన్న.

నా కాయలు ముంతెడేసి
నా గింజలు పట్టెడేసి
నా విత్తులు కాయలు రాలిపడ్డ
నలిగిపోవు నక్కనడ్డి.

ఇనుపగుళ్ళవంటి గట్టి
నాకాయల భయంపుట్టి
నరులు నన్ను చేరరారు
నా నీడను నిదురపోరు.

ఇంత చిన్న గింజ నుంచి
ఎంత మొక్క ఎదిగివచ్చు ?
బెత్తెడేమొ, జానెడేమొ
మహా అయితె మూరెడేమొ.

తనపక్కని నిలిచియున్న
ఆకాశమునంటుచున్న
నన్ను చూచి అంత చిన్న
మొక్క ఎంత భయపడునో !

తాళ వృక్ష మీ తీరున
చాలసేపు తనివి తీర
జాలిపడియె – నవ్వుకొనియె
రకరకాల వగలుపోయె.

బొంత కాకి ఎగిరిపోయె
కొన్నినాళ్ళు గడచిపోయె
మఱ్ఱి విత్తనమ్ము మాట
మరచిపోయె తాటిచెట్టు.

వానలు పడి తాటి మీది
వట బీజము మోసులెత్తె
చిట్టిపొట్టి నూగువేళ్ళు
పట్టుకొరకు పాకులాడె.

గిఱ్ఱున నేడాది తిరిగె
మఱ్ఱి మొక్క మూరెడాయె
దాని వేళ్ళు తాటిచెట్టు
కంఠానికి ఉచ్చులాయె.

తాటి మాను మీద మఱ్ఱి
తాపడమైనట్లు పెరిగె
వామనమూర్తి విధమ్మున
వటము తాటినాక్రమించె.

4.2.1 ఈ క్రింది వాక్యలోని ఖాళీలను పాఠంలోని పదాలతో పూర్తిచేయించండి

(a) కాకి మర్రి పండును __________ నొక్కి పట్టింది. (1)

(b) మర్రిగింజ ఆ __________ మధ్య రాలె. (1)

(c) బెత్తెడేమో జానెడేమో __________ మూరెడేమొ. (1)

(d) తొడికాయల భయానికి __________ నన్ను చేరరారు. (1)

(e) చిట్టిపొట్టి __________ కొరకు పాకులాడె. (1)

(f) నాకాయలు __________ నాగింజలు పట్టెడేసి. (1)

(g) __________ నిలిచియున్న ఆ కాశమునంటుచున్న. (1)

4.2.2 ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు రాయించండి

(a) ఎవరికి సూర్యదర్శన ప్రాప్తంకా లేదు ? (2)

(b) సూర్యదర్శనం కాకపోతే ఏమవుతుంది ? (2)

(c) గర్భాంధుడు తుట్టతుదకు ఏమవుతాడు ? (2)

(d) దొడ్డవారిని అపహాసిస్తే ఏమవుతుంది ? (2)

(e) దొడ్డవారంటే ఎవరు ? (2)

4.2.3 ఈ క్రింది వాక్యములకు అర్థమివ్వండి

(a) తాపడమైనట్లు (3)

(b) రకరకాల వగలుపోయె (3)

(c) భయంపుట్టి (3)

(d) గాలిలోని ధూళికన్న (3)

(e) నలిగిపోవు (3)

(f) బెత్తెడేము (3)

**[35]**

**Total: 70 marks**

IEB Copyright © 2013